ప్రజాశక్తి

గురువారం 27 జూన్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఇళ్ల బిల్లులపై ఆశ

- టిడిపి హయాంలో నిర్మించిన గృహాలకు నేటికీ చెల్లించని సొమ్ము
- నిర్మాణ, వడ్డీ భారంతో లబ్ధిదారుల అవస్థలు
- కొత్త ప్రభుత్వం కనికరించేనా..!

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

టిడిపి ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ గృహ పథకం కింద నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు రాని పేదల్లో మళ్లీ ఆశ మొలకెత్తింది. జిల్లాలో 2019 వరకు మంజూరైన ఇళ్లల్లో పూర్తికాని వాటికి వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి బిల్లులు చెల్లిస్తామని చెప్పినా, పైసా కూడా విదిలించలేదు. కట్టిన ఇంటి నిర్మాణానికి బిల్లు ఇవ్వకపోవడంతో పేదలు చేసిన అప్పులు, తనఖా పెట్టిన వస్తువులు ఈనాటికీ కొంతమంది పేదలు విడిపించుకోలేకపోయారు. ఇంటి నిర్మాణ భారానికి వడ్డీ తోడవడంతో పేదలు నేటికీ బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కాలంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు చెల్లిస్తారన్న ఆశ లబ్ధిదారుల్లో కలుగుతోంది.

జిల్లాలోని చోడవరం, మాడుగుల, అనకాపల్లి, పెందుర్తి, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజక వర్గాల్లో 2018-19 వరకు 2,12,864 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో పెందుర్తి నియోజకవర్గంలో రెండు ఇళ్ల నిర్మాణం పేదలు ప్రారంభించలేకపోయారు. ప్రారంభించిన 2,12,864 ఇళ్లల్లో నిర్మాణాలు పూర్తి చేసుకోగలిగిన 57,235 మంది లబ్ధిదారులకు అప్పట్లో ప్రభుత్వం డబ్బులు చెల్లించింది. స్లాబ్ వేసుకున్న ఇళ్లకు కూడా బిల్లులు చెల్లించింది. ఈ రెండు స్థాయిల్లోని ఇళ్ల నిర్మాణాలకు రూ.37.62 కోట్లు అందజేసింది. బేస్‌మెంట్‌లోపు, బేస్‌మెంట్, లింటల్ లెవల్, రూఫ్ లెవల్‌లో ఇళ్లు కట్టుకున్న సుమారు 21,490 మంది లబ్ధిదారులకు వైసిపి ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. వాటిని పూర్తిచేసే నిర్ణయం తీసుకోలేదు. ఇళ్లు మంజూరుకాకుండా.. ఎమ్మెల్యేలు చెప్పిన ప్రకారం కట్టుకున్న ఇళ్లంటూ బిల్లులు ఇవ్వలేదు. దీంతో నిర్మాణాలు ముందుకు సాగలేదు. అయితే ఆ లబ్ధిదారుల ఆశలు ఇప్పుడు నెరలేరేలా మిగతా 2లో..

నియోజకవర్గాల వారీగా బిల్లులు అందని ఇళ్ల లబ్ధిదారులు

నియోజకవర్గం	లబ్ధిదారులు
మాడుగుల	3542
అనకాపల్లి	2043
పెందుర్తి	1279
యలమంచిలి	2823
పాయకరావుపేట	4321
నర్సీపట్నం	4473

రైళ్ల రద్దు నేపథ్యంలో ఉన్న కొద్దిపాటి రైళ్ల రిజర్వేషన్ల బోగీల్లో కిక్కిరిసిన ప్రయాణికులు

రైళ్ల రద్దుతో జనం అవస్థలు

- సింహాద్రి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లు తరుచూ క్యాన్సిల్
- విజయవాడలో భద్రతా పనులే కారణమంటున్న రైల్వే
- సామాన్యులపై విపరీత ప్రయాణ భారం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

అతి తక్కువ ఖర్చుతో సుదూర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే సామాన్యుని రవాణా సాధనం రైలు బండి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నానాటికీ ఆ తరగతికి ఆ రైలు బండి అందకుండా పోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. విశాఖ నుంచి, విశాఖ మీదుగా వెళ్లే పలు రైళ్లు నిత్యం అవస్థల ప్రయాణాన్నే మిగుల్చుతున్నాయి. దీంతో పాసింజర్‌లు తీవ్ర అసౌకర్యానికి, ఆవేదనకూ గురౌతున్నారు. వాల్తేరు రైల్వేలో ఈ పరిస్థితులను అధిగమించలేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. రైళ్ల రద్దు, టెర్మినేషన్ అనేవి తాత్కాలికమేనని, విజయవాడ డివిజన్‌లో భద్రతా పనులే దీనికి కారణమని రైల్వే ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. సింహాద్రి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లను నెలల పాటు రద్దు చేసిన క్రమంలో సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రమంగా మిగతా 2లో..

విశాఖ నగరంలో జోరువాన

వార్త 2లో..

పింఛన్ సొమ్ము విడుదల

వార్త 2లో..

స్కూలు బస్సులు, ఆటోలపై కొరడా

వార్త 2లో..

మాదక ద్రవ్యాల నిర్మూలనా ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న హోం మంత్రి అనిత

మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత

వార్త 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఇళ్ల బిల్లులపై ఆశ

ఉన్నాయి. గత టిడిపి ప్రభుత్వ కాలంలో ఇళ్ల కట్టుకొని బిల్లుల రాని పేదల జాబితాపై నివేదికను ప్రభుత్వం కోరుతుందన్న అంచనాతో గృహనిర్మాణ శాఖాధికారులు నివేదిక తయారుచేస్తున్నారు. దానిలో వివిధ స్థాయిల్లో ఇంటి నిర్మాణం చేసుకున్న 21,488 మందికి బిల్లులు ఇవ్వలేదని ప్రాథమికంగా గుర్తించారు.

రైళ్ల రద్దుతో జనం అవస్థలు

రైళ్ల సామాన్యునికి దూరమవుతాయా ? అనే అనుమానాలు పలువురిని కలచివేస్తున్నాయి. పొద్దస్తమానం రైళ్ల రద్దుతో విసిగి వేసారే ప్రయాణికులు వ్యక్తిగత రవాణా వైపు దృష్టిసారించేలా రైల్వేల్లో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో డజన్ల కొద్దీ పాసింజర్ రైళ్ల కుదింపు, వాటి బోగీలకు కొద్దిపాటి మార్పులు చేసి అధిక ఆదాయం వచ్చే వందేభారత్, ఇతర రైళ్లకు అమర్చే విధానం కూడా రైలు ప్రయాణికులను తీవ్ర ఇక్కట్లపాల్జేస్తోంది.

ప్రజల ఆందోళనతో కొంత దిగొచ్చిన రైల్వే

వాల్తేరు రైల్వేలో రత్నాచల్, జన్మభూమి రైళ్లకు ఎంతో ప్రాధాన్యం ఉంది. విశాఖ లేదా ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రయాణికులకు ఆ రైళ్లు ఎంతో సౌకర్యవంతంగా ఉండేవి. వాటిని తొలుత ఆగస్టు వరకూ రద్దు చేస్తున్నట్లు రైల్వే ప్రకటించింది. ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో రైల్వే శాఖ దిగొచ్చి జన్మభూమిని ప్రస్తుతానికి పునరుద్ధరించింది. ఇవి కాకుండా మరో ఏడు రైళ్లు కూడా నిత్యం రద్దవుతున్నాయి. కేన్సలేషన్, రీషెడ్యూలింగ్ నిరంతర ప్రక్రియగా కనిపిస్తోంది.

వాల్తేరు డివిజన్‌లో మళ్లీ పలు రైళ్లు రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు డివిజన్‌లోని పుండి-నౌపడ మెయిన్ లైన్‌లో వంతెన పునర్నిర్మాణ పనులు, ఇతర భద్రతా సంబంధిత ఆధునికీకరణ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు, రీ షెడ్యూల్ చేశారు. ఈ క్రమంలో 08546 విశాఖపట్నం - కోరాపుట్ ప్యాసింజర్ స్పెషల్ రైలును జూన్ 26న రద్దు చేశారు. అలాగే 07471 పలాస-విశాఖపట్నం ప్యాసింజర్‌ను, 08522 విశాఖపట్నం -గుణుపూర్ ప్యాసింజర్‌ను, 07470 విశాఖపట్నం - పలాస ప్యాసింజర్‌ను, 08521 గుణుపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్‌ను, 08545 కోరాపుట్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ రైళ్లను జూన్ 27న రద్దు చేసారు.

రైళ్ల రీషెడ్యూల్:

18417 పూరీ-గుణుపూర్ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 27న షెడ్యూల్ సమయం 12.00 గంటలకు బదులు 2 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 14.00 గంటలకు రీషెడ్యూల్ చేశారు. 12830 భువనేశ్వర్ - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 27న షెడ్యూల్ సమయం 12.10 గంటలకు బదులుగా 3 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 15.10 గంటలకు రీషెడ్యూల్ చేశారు. 08527 రాయ్‌పూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ జూన్ 27న షెడ్యూల్ సమయం ఉదయం 05.20 గంటలకు బదులుగా 2 గంటలు ఆలస్యంగా 7.20 గంటలకు రీషెడ్యూల్ చేశారు. 18189 టాటానగర్ - ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 27న షెడ్యూల్ సమయం ఉదయం 05.15 గంటలకు బదులు 2 గంటలు ఆలస్యంగా 07.15 గంటలకు రీషెడ్యూల్ చేశారు.

వివేక్ ఎక్స్‌ప్రెస్ సేవలు పెంపు

ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 22504/22503 దిబ్రూగఢ్ - కన్యాకుమారి - దిబ్రూగఢ్ వివేక్ ఎక్స్‌ప్రెస్ ఫ్రీక్వెన్సీని వారానికి ఐదు రోజుల నుంచి డైలీకి పెంచాలని నిర్ణయించారు. ఈ క్రమంలో 22504 దిబ్రూగఢ్-కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ జులై 8 నుంచి ప్రతిరోజూ డిబ్రూగఢ్ నుండి, 22503 కన్యాకుమారి -దిబ్రూగఢ్ వివేక్ ఎక్స్‌ప్రెస్ జులై 12 నుంచి ప్రతిరోజూ కన్యాకుమారి నుంచి బయలుదేరుతాయి.

శ్వేతపత్రాలతో వెలుగులోకి అక్రమాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వైసిపి ప్రభుత్వంపై త్వరలో శ్వేత పత్రాలు విడుదల చేస్తామని టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. అవి విడుదలైతే జగన్మోహన్ రెడ్డి అక్రమాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో ప్రజాధనంతో రుషికొండ ప్యాలెస్‌ను మించి వైసిపి కార్యాలయాలు కట్టారన్నారు. ఒంగోలు మినహా రాష్ట్రంలో నిర్మించిన 25 వైసిపి కార్యాలయాలకూ అనుమతులు లేవని చెప్పారు. రాష్ట్రంలో ప్రైవేటు స్థలాలు కబ్జా చేసి మరీ వాటిని నిర్మించారన్నారు. జీవితకాలం తానే ముఖ్యమంత్రిగా ఉంటానని జగన్మోహన్ రెడ్డి భావించి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారన్నారు. అనకాపల్లిలో కాపు భవనం కోసం స్థలం కేటాయిస్తే ఆ స్థలంలో వైసిపి కార్యాలయం నిర్మించారని చెప్పారు. గతంలో టిడిపి నాయకుల భవనాలను కూల్చేశారన్నారు. అనుమతులు లేకుండా కట్టిన వైసిపి కార్యాలయాలను అధికారులు వెంటనే కూల్చి వేయాలని, ఆ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు వ్యక్తుల దగ్గర వైసిపి తీసుకున్న స్థలాలను మరలా వారికి అప్పగించాలన్నారు. సమావేశంలో పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, జివిఎంసిలో టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

28 నుంచి అరకు వ్యాలీలో ఫొటోగ్రఫీ సదస్సు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వాల్తేరు ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ కెమెరా దినోత్సవం సందర్భంగా ఈ నెల 28, 29, 30వ తేదీలలో మూడు రోజులు పాటు అరకు వ్యాలీ వేదికగా నేచర్, ల్యాండ్‌స్కేప్, స్టిల్ లైఫ్‌పై ఫొటోగ్రఫీ సదస్సు జరగనుందని సొసైటీ కార్యదర్శి, సీనియర్ ఫొటో జర్నలిస్ట్ ఎంవి.శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఆ సదస్సుకు చెన్నయ్, కాకినాడ, రాజమండ్రి, చీరాల, హైదరాబాద్ ప్రాంతాల నుంచే కాకుండా ఏపి ఫొటోగ్రఫీ అకాడమీ అనుబంధ సంస్థల ఫొటోగ్రఫీ క్లబ్స్ నుంచి స్థానిక ఫొటోగ్రాఫర్లు హాజరవుతారని తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

అందుబాటులో ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14500
రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశాఖ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం బీచ్ రోడ్డులోని కాళీ మాత మందిరం నుంచి వైఎంసిఎ వరకూ మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచీ రాష్ట్రంలో గంజాయి, ఇతర డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించేందుకు అడుగులు వేస్తున్నానన్నారు. విశాఖను అద్భుత నగరంగా అభివర్ణిస్తారని, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దామని పిలుపునిచ్చారు. పోలీసులకు మాదక ద్రవ్యాలపై టోల్ ఫ్రీ నెంబర్ 14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. మాదక ద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవగాహన ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి కలెక్టర్ మయూర్ అశోక్, పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ వారి సందేశాలను అందజేశారు. అనంతరం అవగాహన ర్యాలీలో పాల్గొన్న సుమారు వెయ్యి మందితో హోం మంత్రి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె.ఫక్కీరప్ప, డిసిపి (క్రైమ్స్) పి.వెంకటరత్నం, డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ సొమ్ము విడుదల

జులై 1న ఇళ్లకు వెళ్లి అందజేత

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని 24 మండలాలు, యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలు, అనకాపల్లి అర్బన్‌లో 2,64,023 మంది పింఛన్‌దారులకు ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత సొమ్ము రూ.174.67 కోట్లును ప్రభుత్వం విడుదల చేసింది. పెంచిన పింఛన్ డబ్బులను జులై ఒకటి నుంచి సచివాలయ ఉద్యోగులతో ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందించనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్, డప్పు కళాకారులు, తదితర పింఛన్‌దారులకు రూ.4 వేలను అందించనుంది. ఇది గతం కంటే రూ.వెయ్యి ఎక్కువ. అలాగే వారికి ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించి నెలకు వెయ్యి చొప్పున మూడు వేలు కలిపి మొత్తం రూ.7 వేలను జులై ఒకటిన ఇవ్వనుంది. వికలాంగులు, క్షయరోగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు రూ.5 వేల నుంచి రూ.15 వేలకు, కిడ్నీ, లివర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల పింఛన్‌ను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచి ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో జిల్లాలోని పింఛన్‌దారులకు ఇచ్చే సొమ్ము రూ.77 కోట్ల నుంచి ఈసారి రూ.174.67 కోట్లకు పెరిగింది.

స్కూలు బస్సులు, ఆటోలపై కొరడా

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నిబంధనలు ఉల్లంఘించిన రెండు స్కూలు బస్సులు, మూడు స్కూలు ఆటోలపై బుధవారం కేసులు నమోదు చేసినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి రాజారత్నం మీడియాకు తెలిపారు. తమ ప్రత్యేక బృందాలు భీమిలి, సింహాచలం తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి సదరు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 13 నుంచి ఇప్పటి వరకూ 34 కేసులు నమోదు చేసి, ఒక బస్సును సీజ్ చేశామని తెలిపారు. 21 ఆటోలపై కేసులు నమోదు చేసి ఒక ఆటోను సీజ్ చేసినట్లు వెల్లడించారు. బుధవారం జరిగిన తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు ఐ.వేణుగోపాలరావు, బాలాజీరావు, ఎంఎస్‌వి.ప్రకాశ రావు, రాజారావు పాల్గొన్నారని తెలిపారు.

వైద్య బృందాలు చుట్టుమెట్ట గ్రామాన్ని సందర్శించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇటీవల అల్లూరి జిల్లా పెదబయలు మండలం చుట్టుమెట్ట గ్రామంలో మూఢనమ్మకాల ప్రభావంతో సరైన వైద్య సదుపాయాలు లేక ఇద్దరు చనిపోయిన నేపథ్యంలో ఆ గ్రామాన్ని వైద్య బృందాలు సందర్శించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు జె.రవి, రాష్ట్ర నాయకులు టి.శ్రీరామమూర్తి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామస్తుల అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని గిరిగ్రామాల్లో భూత వైద్యులు తమ పబ్బంగడుపుకుంటున్నారని తెలిపారు. తక్షణమే పెదబయలు తహశీల్దార్ వైద్య బృందాలను తీసుకొని ఆ గ్రామాన్ని పర్యటించి సరైన వైద్యాన్ని ప్రజలకు అందించాలన్నారు. దెయ్యం, పూనకాలు వంటివి అబద్ధాలని తెలియజేయడమే కాకుండా వాటిపై సరైన అవగాహనను ప్రజలకు కల్పించాలని కోరారు.

దేవస్థానానికి గృహం బహూకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాత నగరంలోని బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి గంటి కుటుంబీకులైన గంటి కామేశ్వరరావు, గంటి ప్రభాకర్, గంటి అరుణ్ కుమార్, గంటి శ్యామల దేవిలు పాతనగరం పల్లవారి వీధిలోగల రూ.40 లక్షల విలువగల గృహాన్ని విరాళంగా అందజేశారు. గంటి లక్ష్మీ నరసమ్మ వారసులైన వారంతా బుధవారం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం పేరున జాయింట్ సబ్ రిజిస్ట్రార్ (విశాఖపట్నం) వారి కార్యాలయంలో రిజిస్టర్ చేయించి, ఇంటి తాళాలను కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు. వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

విశాఖలో జోరువాన

విశాఖ నగరంలో బుధవారం జోరు వాన కురిసింది. సాయంకాలం వేళ చల్లనిగాలులు వీచాయి. లోతట్టు ప్రాంతాలలోకి నీరు చేరింది.

గంటా ముంగిట సమస్యలు – సవాళ్లు

సుందరీకరణకు నోచుకోని చిల్లపేట పెద్ద చెరువు ఇదే..

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎమ్మెల్యేగా గెలుపొందిన కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.

ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్ నిర్మాణం..

తగరపువలస ప్రజల చిర కాల వాంఛ అయిన ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్‌ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి. మద్దిలపాలెం డిపో నుంచి తగరపువలస దాదాపు 35 బస్సు సర్వీసులు (222), పెందుర్తి వెళ్లే 4 బస్సులు (55టి), అనకాపల్లి వెళ్లేందుకు అనకాపల్లి, మద్దిలపాలెం డిపో లకు చెందిన 6 బస్సులు (888), స్టీల్ సిటీ డిపో కూర్మన్నపాలెం నుంచి 3 బస్సులు (111 వి) నిత్యం తగరపువలస వెళ్తూ వస్తుంటాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతంలో ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. తగరపువలస నుంచి భీమిలి వెళ్లేందుకు, భీమిలి నుంచి తగరపువలస వచ్చేందుకు ఆర్‌టిసి బస్సు సదుపాయం కల్పించాలి. మారుమూల గ్రామాలైన భీమిలి మండలం అన్నవరం, పెద నాగమయ్యపాలెం గ్రామాలకు గతంలో కార్గో బస్సులు ఉండేవి.

జగ్గమ్మ గెడ్డ రిజర్వాయర్ నిర్మాణం

సుమారు 150 ఎకరాలకు సాగు నీరు అందించే ఆనందపురం మండలం, కుసులవాడ పంచాయతీ పరిధిలో జగ్గమ్మగెడ్డ రిజర్వాయర్ ఎడమ, కుడి కాల్వల మరమ్మతులు చేపట్టాలి. తగరపువలసలో, ఆనందపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి.

రైతు బజారును వినియోగం లోకి తేవాలి

తగరపువలసలో ఇప్పటికే నిర్మించిన రైతు బజారులో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. త్వరగా వినియోగంలోకి తేవాలి. నియోజక వర్గ కేంద్రమైన భీమిలిలో శిథిలా వస్థకు చేరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, వినియోగంలోకి తేవాలి.

ట్యాంక్ బండ్ తరహా అభివృద్ధి చేయాలి

చిట్టి వలస – చిల్లపేట పెద్ద చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలి. ఎప్పటి నుంచో ఈ సమస్య ఉంది. వివిధ ప్రాంతాల నుంచి ఈ చెరువులో మురుగు నీరు చేరడం, చేరిన నీరు బయటకు వెళ్లే మార్గం లేక పోవడంతో అనివార్యంగా దుర్వాసన వస్తోంది. సుందరీకరణ పనులను ప్రారంభించడం ద్వారా దుర్వాసన సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుంది.

వసతి గృహ భవనాలపై ప్రత్యేక దృష్టి

భీమిలి ప్రభుత్వ డైట్ ఎదురుగా శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ భవనాన్ని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలి. అవసరం అనుకుంటే కొత్తది నిర్మించాలి. అలానే తగరపువలస, బంగ్లా మెట్టలో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ భవనం కూడా శిథిలావస్థకు చేరింది. ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాల నుంచి ఎంతో మంది దళిత విద్యార్థులు శిథిల భవనాల్లో ఉంటూ చదువులు కొన సాగిస్తున్నారు

రాజీవ్ గృహ కల్ప సముదాయంలో ..

జివిఎంసి నాల్గో వార్డు పరిధి నేరెళ్లవలస కాలనీలోని రాజీవ్ గృహకల్ప గృహ సముదాయంలో తాగు నీటి సదుపాయం కల్పించాలి. దాదాపు 500 కుటుంబాలు నివాసం ఉండేందుకు వీలుగా నిర్మించిన ఈ కాలనీలో ప్రస్తుతం పట్టుమని 30 కుటుంబాలైన లేవంటే పరిస్థితి ఎంత దయనీయమో అర్థం చేసుకోవచ్చు.

నేరాలు ఘోరాలు

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధి బొడ్డవానిపాలెం గ్రామానికి చెందిన బత్తుల దివ్య కుమార్తె బత్తుల నిఖిత (13) కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం... వెల్లంకి జడ్‌పి హైస్కూల్‌లో నిఖిత 9వ తరగతి చదువుతోంది. ఈ నెల 24వ తేదీన పాఠశాలకు వెళ్లిన నిఖిత సాయంత్రానికి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లేదు. దీంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సిఐ టివి తిరుపతిరావు ఆధ్వర్యాన ఎస్సై శివ దర్యాప్తు చేస్తున్నారు.

విలేకరిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఒక స్థలం విషయమై వార్తా పత్రికలో రాసిన విలేకరిని బెదిరించడంపై ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ప్రజా ప్రతినిధి విలేకరి పి.రామరాజు ఒక స్థలం విషయమై పత్రికలో వార్త రాశారు. వార్తలో తన ప్రస్తావన వచ్చిందంటూ దీనదయాల్‌పురంలో ఉంటున్న కంచర్ల సందీప్ బుధవారం రామరాజు ఇంటికి వెళ్లి బెదిరించాడు. 'నాపై వార్త రాస్తావా? నీ సంగతి చూస్తానంటూ' కుటుంబ సభ్యుల సమక్షంలో హెచ్చరించాడు. దీనిపై రామరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు.

కళా జాతాలో నాటికలు ప్రదర్శిస్తున్న కళాకారులు

అంగన్‌వాడీ కేంద్రంలో కళాజాతా

ప్రజాశక్తి - ఆరిలోవ : ఐసిడిఎస్ ప్రాజెక్టు (అర్బన్) ఆధ్వర్యాన గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో – బేటీ పడావో నినాదంతో బుధవారం కళాజాతా నిర్వహించారు. గర్భిణిలు, బాలింతలు, కిషోర బాలికలు, గృహిణులు, ఆరేళ్లలోపు పిల్లలు పాల్గొన్నారు. బాల్యవివాహాల నిషేధం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై బాలికలకు సిడిపిఒ రమణ కుమారి అవగాహన కల్పించారు. అంతకుముందు కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుందరి, మెడికల్ ఆఫీసర్ కిరణ్ లలిత దేవి, అంగన్వాడీ వర్కర్ శ్యామల దేవి, ఆశా వర్కర్ బి.జయ, పి.ఆశాజ్యోతి, ఎఎన్ఎం సరళ, అంగన్వాడీ టీచర్ రమాదేవి పాల్గొన్నారు.

హుండీ నగదును లెక్కిస్తున్న దేవస్థానం సిబ్బంది

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.50 కోట్లు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు 28 రోజులకు గాను బుధవారం ఈవో సింగల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో లెక్కించారు. నగదు రూ.2 కోట్లు 50 లక్షలు, 52 వేలు 507, బంగారం 183 గ్రాముల 200 మిల్లీగ్రాములు, వెండి 15 కిలోల 125 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాధ, వివిధ విభాగాల ఎఇఒలు, ఇంజినీరింగ్ అధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది, సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన వారితో ప్రిన్సిపల్

నేషనల్ బ్యూటీషియన్ డే

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం నేషనల్ బ్యూటీషియన్ డే నిర్వహించారు. ఇక్కడున్న స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన 151 మంది అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టులు, పూర్వ విద్యార్థులు, బ్యూటీ పార్లర్ల నిర్వాహకులు, అందులో విధులు నిర్వర్తిస్తున్న వారితో పాటు ప్రిన్సిపల్ సిహెచ్ మురళీకృష్ణ, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్, ట్రైనర్ బి.అన్నపూర్ణ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -పిఎం పాలెం : శ్రీరామ్ ప్రాపర్టీ సబ్‌స్టేషన్ 11కెవి ఫీడర్ మరమత్తుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇఇ మండల అప్పలనాయుడు తెలిపారు. వెంకటేశ్వర స్వామి మెట్ట, కుషి షాపింగ్ మాల్, పాత మధురవాడ మెట్ట, వుడా కాలనీ మెయిన్ రోడ్డు ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఏయూకు ఏసీ బహూకరణ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగానికి నగరానికి చెందిన డాక్టర్ డి.వి.గణపతిరాజు ఏసీని అందించారు. బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సమక్షంలో ఏసీకి సంబంధించిన పత్రాలను విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజుకు అందించారు. ఏయూ పూర్వ విద్యార్థిగా విభాగానికి తన సహకారంగా దీనిని అందించినట్లు డాక్టర్ డివి గణపతిరాజు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ విధమైన సహాయాన్ని అందిస్తానని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

మండల సమావేశంలో ఎంపిపి

భీమిలి మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి వాసు రాజు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలో ఇప్పటికే పూర్తికావచ్చిన పలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, ప్రారంభకాని పనులను ప్రారంభించాలని ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్య నారాయణ రాజు (వాసు రాజు) సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిపి అధ్యక్షతన బుధవారం ఎండిఒ కార్యాలయంలో మండల పరిషత్ సభ్యుల సాధారణ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలు, విభాగాల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.

ఎంఇఒ ఎం.శివరాణి మాట్లాడుతూ మండలం, జివిఎంసి పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 55 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావాల్సి ఉందన్నారు. 20 పాఠశాలలు ఒకే టీచర్‌తో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న జిఒ 117 ప్రకారం 20 మంది విద్యార్థులకు ఒకే టీచర్ 5 తరగతులు బోధించడం చాలా ఇబ్బంది అని తెలిపారు. 21 నుంచి 60 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం వల్ల ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని పేర్కొన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ జి.వి.గౌరి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద ఏడాది కాలంలో కూలీలకు 89 వేల పని దినాలు కల్పించామని తెలిపారు. హౌసింగ్ ఎఇ ఎం.హుస్సేన్ మాట్లాడుతూ, గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యాన మండలం, జివిఎంసి నాల్గో వార్డు (5 విలీన పంచాయతీలు)లో 2075 ఇళ్లకు గాను ఇప్పటి వరకు 884 పూర్తయినట్లు చెప్పారు. వివిధ దశల్లో ఉన్న వాటిని గడువు లోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తాళ్లవలస పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ, తమ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో మందులు, ఎఆర్‌వి, ఎఎస్‌వి ఉన్నాయని వివరించారు. వైస్ ఎంపిపిలు బి.బంగారు నాయుడు, ఎస్.దుర్గాలమ్మ, ఎండిఒ డాక్టర్ వి.జానకి, తహశీల్దార్ టి.గోవింద పాల్గొన్నారు.

ఆనందపురం రోడ్డు వెడల్పు చేయాలి

జైజవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం మేజర్ గ్రామపంచాయతీలో రోడ్డు వెడల్పు చేయాలని జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ కోరారు. రోడ్డు వెడల్పు చేయాలని ఎన్నోసార్లు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు గ్రామాల ప్రజలు ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. రోడ్డుకిరువైపులా వ్యాపారులు చేస్తుండటంతో రహదారి మరింత చిన్నదిగా మారి వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. గ్రామంలోకి వస్తే ఆలస్యమవుతుందని స్కూలు బస్సులను పంపడానికి ఆయా యాజమాన్యాలు అంగీకరించడంలేదని వివరించారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా ఆనందపురం గ్రామంలో రోడ్డు వెడల్పునకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇరుకు రోడ్డుతో నిలిచిపోయిన ట్రాఫిక్

సీనియర్లను సన్మానించుకున్న షిప్‌యార్డు రిటైర్డ్ ఉద్యోగులు

షిప్‌యార్డు విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-మాధవధార : హిందూస్థాన్ షిప్‌యార్డు రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయకలయిక బుధవారం మాధవధారలోని మాధవస్వామి మున్సిపల్ కల్యాణ మండపంలో నిర్వహించారు. 30 నుంచి 40 సంవత్సరాలు షిప్‌యార్డులో వివిధ హోదాల్లో పనిచేసి విరమణ పొందిన ఉద్యోగులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పిల్లలు, కుటుంబ సభ్యుల గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. కంపెనీలో జరిగిన పాత సంఘటనలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ గడిపారు. వారిలో 80 సంవత్సరాలు దాటిన 17 మందిని సత్కరించారు. భోజన విరామం తరువాత హుష్ కాకి అప్పారావు, మిత్రులు తమ కళా నైపుణ్యంతో ఆహ్లాదపరిచారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి 500 మందికిపైగా హాజరై జయప్రదం చేసిన వారికి, ఆర్థిక సహాయం చేసిన సభ్యులకు హిందూస్థాన్ షిప్ యార్డు రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

బోరు మరమ్మతులు పూర్తి

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చిన బోరు

ప్రజాశక్తి-ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధి మల్కాపురం వెంకన్నపాలెంలో 49/1 నెంబర్ చేతి బోరుకు అధికారులు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చారు. 'పనిచేయని చేతి బోరు' శీర్షికన ఈ నెల 25వ తేదీన ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం అధికారులు, సిబ్బంది వచ్చి మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తెచ్చారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న శీను

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక, మధురవాడ : శ్రీ దుర్గా శ్రీనివాస ఫ్యాబ్రికేషన్ అధినేత జాగరపు శ్రీను బుధవారం ఇద్దరు విద్యార్థినులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. చదువుకు అవసరమయ్యే పుస్తకాలను తమ సంస్థ ద్వారా ఏటా ఇద్దరికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ల వినోద్, తోకాడ శీను, జాగరపు మునసయ్య, జగ్గయ్య, సాయి, తోకాడ ప్రసాద్, సుధమల్ల వెంకట్రావు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి ఐదో వార్డు పరిధి బొట్టవానిపాలెం, శివశక్తినగర్, బోరవానిపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం పుస్తకాలు, స్కూల్ బ్యాగులను టిడిపి నాయకులు మొల్లి లక్ష్మణరావు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులను కోరారు. తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో చొరవ చూపి పిల్లలందరూ పాఠశాలకు వెళ్లే విధంగా శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకటరమణ, బోయి రమాదేవి, ఈగల రవికుమార్, సరస్వతి పాల్గొన్నారు.

ఆనందపురం మండల: టిడిపి అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పోస్టు ఖాళీగా ఉండటంతో ఎవరికి వరిస్తుందోనని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న బొద్దపు శీను టిడిపికి రాజీనామా చేసి ఎన్నికల సమయంలో వైసిపిలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి మండల పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగానే ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్ష పదవిపై మంతనాలు సాగిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రేసులో టిడిపి సీనియర్ నాయకులు పొడుగుపాలెం గ్రామానికి చెందిన కర్రోతు సత్యనారాయణ, గతంలో జడ్‌పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన తర్లువాడ గ్రామానికి చెందిన తాత్రాజు అప్పారావు, మామిడిలోవ గ్రామ సర్పంచ్ బల్రెడ్డి మల్లికార్జునరావు (చంటి), చందక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పాండ్రంకి అప్పలరాజు తదితరులు మండల పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు.

పొడుగుపాలేనికి చెందిన కర్రోతు సత్యనారాయణ గతంలో గుడిలోవ నీటి ఆనకట్టకు ఛైర్మన్‌గా పనిచేశారు. మండలంలో అందరి మన్ననలు పొందుతూ, పార్టీ పటిష్టతకు కష్ట కాలంలో పనిచేసిన వ్యక్తి గుర్తింపు ఉంది. మండల కేంద్రంలో ఉంటున్న సత్యనారాయణకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆనందపురం, పొడుగుపాలెం నాయకులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దగ్గర తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

కర్రోతు సత్యనారాయణ

బలిరెడ్డి మల్లికార్జునరావు

పాండ్రంకి అప్పలరాజు

తాత్రాజు అప్పారావు

గంభీరం మాజీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు సీనియర్ నాయకులుగా ఉన్నారు. ఆయన కూడా పార్టీ అధ్యక్షునిగా అన్ని అర్హతలు ఉన్నవాడిగా భావిస్తున్నారు. మామిడిలోవ సర్పంచ్ బల్రెడ్డి మల్లికార్జునరావు సీనియర్ నాయకులుగా పార్టీ కష్ట కాలంలో ప్రతిపక్ష నాయకులను సమస్యలపై నిలదీసి అందరి దృష్టిలో పడ్డారు. తర్లువాడ గ్రామానికి చెందిన తాత్రాజు అప్పారావు గత ఎన్నికల్లో జడ్‌పిటిసి సభ్యునిగా పోటీచేసి ఓటమిపాలైనా పార్టీతోనే ఉన్నారని కార్యకర్తల్లో అభిమానం ఉంది. జగన్నాధపురం గ్రామానికి చెందిన పాండ్రంగి అప్పలరాజు యువకుడు, పార్టీ పటిష్టత కోసం కష్టపడి పని చేసే వ్యక్తిగా అభిమానం సంపాదించాడు.

గండిగుండం మాజీ సర్పంచ్ తనయుడు గర్రెడ్డి రమేష్ పేరు కూడా పార్టీ అధ్యక్ష పదవికి కోరాడ రాజబాబు వర్గీయులు సిఫార్సు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటంతో పార్టీ అధ్యక్ష పదవిపై అందరి చూపు కనిపిస్తోంది. నాయకులను, కార్యకర్తలను సమన్వయం పరచడంతో పాటు అందరిని ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీ పటిష్టతకు పనిచేసే సరైన నాయకున్ని ఎంపికచేయాలని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

అసెంబ్లీలో జగన్ ఫ్లోర్ లీడర్ మాత్రమే

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : అసెంబ్లీలో జగన్మోహన్‌రెడ్డి ఫ్లోర్‌లీడర్ మాత్రమేనని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కోరడం ప్రజా తీర్పును అవహేళన చేయడమేనన్నారు. రాష్ట్ర శాసనసభలో పదో వంతు శాసనసభ్యులను గెలుచుకునే పార్టీకి ప్రధాన ప్రతిపక్ష నాయకుని హోదా కలుగుతుందని తెలిపారు. కేవలం 11 స్థానాలు గెలుచుకున్న జగన్మోహన్‌రెడ్డి శాసనసభలో ఫ్లోర్ లీడర్‌గా మాత్రమే అవుతారన్నారు. అసెంబ్లీ నిబంధనలు తెలియజేస్తున్నప్పటికీ లేనిపోని రాద్ధాంతాలు చేయాలని ప్రయత్నించడం ఆక్షేపణీయమన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి నిర్మాణాత్మకమైన ఫ్లోర్‌లీడర్‌గా కొనసాగాలని హితవుపలికారు. ఈ నెల 28వ తేదీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టిడిపి అధ్యక్షులుగా బాధ్యతలు చేపడతానని తెలిపారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు ఆ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయకుమార్, జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పులి వెంకటరమణారెడ్డి, చెరుకూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు కనకమహాలక్ష్మి పండగ

మాధవధారలోని కనకమహాలక్ష్మి దేవాలయం

ప్రజాశక్తి -మాధవధార : మాధవధార సీతన్నగార్డెన్స్‌లో కనక దుర్గాలమ్మ, గాయత్రీదేవి, కనకమహాలక్ష్మి అమ్మవార్ల పండుగలు గురువారం ఆలయ ధర్మకర్త, 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల కీర్తి ఆధ్వర్యాన నిర్వహించనున్నారు. మూడు దేవాలయాలు ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. కనకమహాలక్ష్మి అమ్మవారు విగ్రహం ఈ ఆలయంలో ఉండేది. ఈ ఆలయం పెద్దగా అభివృద్ధికి నోచుకోలేదు ఎవరు పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారింది. అప్పట్లో సనపల సీతారామాంజనేయులు కార్పొరేటర్‌గా ఎన్నికైన సమయంలో ఈ ఆలయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. సొంత నిధులతో కనకదుర్గాలమ్మ, గాయత్రీ దేవి, కనకమహాలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేశారు. మూడు దేవాలయాల్లో నిత్యం పూజలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ ఆలయాలను ఆనుకొని ఉన్న మర్రిచెట్టుకు సుమారు పాతికేళ్లకు పైబడి చరిత్ర ఉంది. ఏటా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

ఏర్పాట్లు పూర్తి

సీతన్నగార్డెన్స్‌లో గురువారం నిర్వహించనున్న కనకదుర్గాలమ్మ, గాయత్రీదేవి, కనకమహాలక్ష్మి అమ్మవార్ల పండుగకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఉభయగోదావరి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారని ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

అగ్నిపథ్‌ను రద్దుచేయాలని నిరసన

ప్రజాశక్తి -గాజువాక : అగ్నిపథ్‌ను రద్దుచేయాలని ఎఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన బుధవారం గాజువాకలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెంగువ అచ్యుతరావు, వై.రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2022 జూన్ 14న అగ్నిపథ్ నియామకాలకు శ్రీకారం చుట్టి అదే సంవత్సరం సెప్టెంబర్ నుంచి అమలు చేసిందని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా కేవలం 4 ఏళ్ల మాత్రమే ఉద్యోగాలు ఉంటాయని, తర్వాత వారు నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని వివరించారు. తక్షణమే అగ్నిపథ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ డిఫెన్స్ విద్యార్థులు, ఎఐవైఎఫ్ జిల్లా ప్రతినిధులు ఈశ్వరరావు, ఎన్.శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన'

ప్రజాశక్తి-ఆనందపురం : ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి చారిత్రక విజయాన్ని కట్టబెట్టారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందని టిడిపి మాజీ సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, ఎర్ర బన్నీ, జనసేన ఆనందపురం మండల ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఫొటోలను బుధవారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ కృష్ణ, సుంకర శివ, దొంతల శ్రీరామ్, బంటుపల్లి బంగారు నాయుడు, చుక్క రామస్వామి, చుక్క గురునాయుడు, జనసేన నాయకులు జాన అప్పలకృష్ణ, తాడివాడ ప్రశాంత్ కుమార్, ఇల్లాపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

1 నుంచి జర్నలిస్టులకు
ఉచిత వైద్యపరీక్షలు
- జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు జులై ఒకటవ తేదీ నుండి అనకాపల్లి ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి బుధవారం తెలిపారు. జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

2023-24 సంవత్సరంలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు అనకాపల్లిలోని ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే వైద్యపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తారని, వైద్య పరీక్షల కోసం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు తనతోపాటు వారి జీవిత భాగస్వామి అక్రిడిటేషన్, ఆధార్ ఇతర ప్రాథమిక వివరాలను ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో బి.చంద్రరావు, సెల్ నెంబర్ 70933 34466, లేదా జి.రాజేష్, సెల్ నెంబర్ 70933 34454కు తెలియ జేయడంతో పాటు అవసరమైన జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లాలని సూచించారు.

ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కంప్లీట్ బ్లడ్‌కౌంట్, రాండమ్ బ్లడ్ షుగర్, థైరాయిడ్ ప్రొఫైల్, సీరమ్ కౌంట్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, లివర్ ఫంక్షన్ టెస్ట్, 40ఏళ్లపైబడిన జర్నలిస్టులకు ఈసీజీ, అవసరాన్ని బట్టి అల్ట్రాసౌండ్ టెస్ట్‌లను ఉచితంగా నిర్వహిస్తారన్నారు.

సిఎల్‌సి చర్చి ఆధ్వర్యంలో
మూడు బోర్లు ఏర్పాటు

బోరు ప్రారంభిస్తున్న మహంతి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట /వడ్డాది : గాజువాక శ్రీనగర్‌కు చెందిన సిఎల్‌సి చర్చ్ మినిస్ట్రీస్ సుధీర్ కుమార్ మహంతి నిధులతో బుచ్చయ్యపేట మండలంలోని మూడు గ్రామాలలో తాగునీటి చేతి బోర్లను ఏర్పాటు చేశారు. బుచ్చెయ్యపేట, కొండపాలెం, కోమల్లపూడి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బోర్లును బుధవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, బ్లెస్సింగ్ చర్చ్ పాస్టర్ రాజేష్ ఆధ్వర్యంలో సిఎల్‌సి చర్చి నిర్వాహకులు సుధీర్‌కుమార్ మహంతి కుమారుడు హల్బాట్ మహంతి ప్రారంభించారు. కోమలపూడిలో స్థానిక సర్పంచ్ గేదెల వెంకయ్యమ్మ విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. సర్పంచ్ సుంకర లక్ష్మి, మాజీ సర్పంచ్ దొంకిన అప్పలనాయుడు, పూడి రామారావు, ఎం వివిఎస్ నాయుడు కుమార్, కాంతి పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి- కె కోటపాడు: వ్యవసాయం, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, వాటికి న్యాయపరిష్కారం కోసం తమసంఘం కృషి చేస్తుందని రైతన్న కార్మికుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు సప్పా శ్రీనివాస్ తెలిపారు బుధవారం మర్రివలస గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగు లాభనష్టాలు, ప్రభుత్వం నుండి వస్తున్న రాయితీలు ఇతర ప్రయోజనాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా పూర్తిస్థాయి విత్తన సరఫరా జరగలేదని, ప్రభుత్వం ప్రకటించిన సాగు పెట్టుబడి సాయం రైతులకు రూ.20 వేలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆధునిక పద్ధతిలో .ఉద్యానవన పంటలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సియాద్రి రవి, మండల కోఆర్డినేటర్ ఇల్లాకు రాము, గ్రామ కమిటీ సభ్యుడు ఈర్లె అప్పారావు పాల్గొన్నారు.

గంజాయిని పూర్తిగా నిర్మూలిద్దాం
● మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే విజయకుమార్

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి - యలమంచిలి : 'యలమంచిలి నియోజక వర్గంలో గంజాయిని పూర్తిగాన నిర్మూలించేందుకు పోలీసులు, ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అధ్యక్షత వహించిన కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ, రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదన్నారు. రాజకీయాలు ఎన్నిక వరకే పరిమితమని, ఇపుడు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తానన్నారు. యలమంచిలిలో కొంతమంది యువత గంజాయికి అలవాటు పడ్డారన్న సమాచారం ఉందని, దాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని, దీనిలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపాలిటీ కౌన్సిల్‌కు 18 నెలల కాలవ్యవధి ఉందని, పంచాయతీ స్థాయి నుంచి యానాద్రి కాల్వ సమస్య సరిదిద్ద లేకపోయామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాలంలోనైనా సరిదిద్దే ప్రయత్నం కొనసాగాలన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇంజనీరింగ్ అధికార్లతో చైర్‌పర్సన్ సమక్షంలోనే ఎమ్మెల్యే సమీక్షించారు. డిఇఇ. వీరయ్య , ఎఇఇ, కమిషనర్ ప్రభాకరరావు సమీక్షలో పాల్గొన్నారు .కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు, టౌన్ ప్లానింగ్ , ఇంజనీరింగ్, అకౌంట్స్, ఐసిడిఎస్, పోలీస్, మెప్మా, శానిటరీ, విద్యాశాఖ, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార్లు హాజరయ్యారు. ఆ ఆసుపత్రి ప్రతినిధులు హాజరు కాకపోవడంపై ఎమ్మెల్యే ఆరా తీశారు. సమావేశంలో తీర్మానాలేవీ చదవకుండానే ఆమోదం తెలపడం కొస మెరుపు.

జాగృతి పొదుపు సంఘం వార్షికోత్సవం

ప్రజాశక్తి- సబ్బవరం: మహిళల పాలిట కల్పవృక్షం జాగృతి పొదుపు సంఘం అని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి సమంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గొట్టివాడ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సంఘ అధ్యక్షుడు కోటిని అమ్మతల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన జాగృతి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ 29వ వార్షిక సమావేశాన్నిసమంత్ కుమార్, ఆడిటర్ వడ్డమాని సుధాకర్ అతిధులు మరియు డైరెక్టర్స్ కలిసి జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జాగృతి సంస్థ కార్యక్రమాలను అభినందించారు. కోట్లు డిపాజిట్లతో కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలా ఎదగాలని ఆకాంక్షించారు. జాగతి సంస్థ 29 వసంతాలను పూర్తిచేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడు తున్నందుకు ఆ సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.సంస్థ అధ్యక్షులు కొట్నీ అమ్మతల్లి నాయుడు మాట్లాడుతూ తమ సంస్థ కార్యకలాపాలను అద్దె భవనంనుంచి సొంత భవనంలోకి మారాయన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత మాట్లాడుతూ తమ సంస్థ రెండు జిల్లాల్లో ఆరు మండలాల్లో 148 గ్రామాల్లో 21966 మంది సభ్యులతో రూ.31.92 కోట్ల టర్నోవర్‌తో నడుస్తుందని వివరించారు. సంస్థ బ్రోచర్‌ను ఆడిటర్ వడ్డమానీ సుధాకర్ ఆవిష్కరించారు. కాలపరిమితి ముగిసిన డైరెక్టర్లను ఎన్నికల అధికారి వివి సుబ్రహ్మణ్యం సమక్షంలో మళ్లీ వారినే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నంబారు సూర్యనారా యణ, మేనేజింగ్ డైరెక్టర్‌గా కందర్ప సుజాత, ఉపాధ్యక్షులుగా గుర్రం అప్పల నరసమ్మలను ఎన్నుకున్నారు.

జ్యోతిప్రజ్వళన చేస్తున్న నాబార్డు అధికారి సమంత్‌కుమార్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
● బాలికల హాస్టళ్లలో సీట్లు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-.అనకాపల్లి : జిల్లా కేంద్రం అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే మహిళ సంక్షేమ హాస్టల్స్‌లో ఎక్కువ సీట్లు పెంచాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో ఉన్న సమస్యలపై అనకాపల్లి డివిజన్ సెక్రెటరీ గొర్లి తరుణ్ మాట్లాడుతూ అనకాపల్లి హాస్టల్స్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే రామకృష్ణను కోరుతూ వినతిపత్రం అందజేశామన్నారు. ఎస్ఎఫ్ఐ అనకాపల్లి డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ లో విలీనం చేయాలని కోరుతూ బుధవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖా మంత్రి హెచ్‌డి కుమారస్వామికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ వినతి పత్రం అందజేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ కాశీ విశ్వనాథరాజులతో కలిసి కేంద్రమంత్రిని కలిసి విన్నవిచారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ లో విలీనం చేయాలని, తద్వారా లాభాల బాట పట్టించాలని కోరారు.



కేంద్ర ఉక్కు మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీలు రమేష్, పురందరేశ్వరి

దళిత మహిళపై దాడి కారకులను శిక్షించాలి
ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం

బాధితురాలిని పరామర్శిస్తున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి- పరవాడ: మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామం సాయినగర్ కాలనీలో దళిత మహిళపై కత్తితో దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. గాజువాక ఆర్‌కె ఆసుపత్రిలో చికిత్స పొంది, డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న బాధితురాలిని పరామర్శించారు. ఈసందర్భంగా ఐద్వానేత మాణిక్యం మాట్లాడుతూ నిందితుడిపై పోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, బాధిత దళిత మహిళకు న్యాయం చేయాలనికోరారు. కార్యక్రమంలో ఐద్వా గాజువాక అధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా నాయకులు పద్మ, సిఐటియు నాయకులు నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉషు ఛాంపియన్‌షిప్ పోటీలకు
'సంస్కృతి' విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిఇఒ

ప్రజాశక్తి - పరవాడ: ఈనెల 28న రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.సీతాలక్ష్మి తెలిపారు. ఇటీవల సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబర్చిన జూనియర్ బాయ్స్ స్టీఫెన్ 45 కేజీల విభాగంలోనూ, భార్గవ్ 65కేజీలు, రాహుల్ 70కేజీలు, అభినవ్ 75కేజీల విభాగంలోనూ క్రిష్ దేవని 70కేజీలు, జూనియర్ గర్ల్స్ హిమనిషి పర్మార్ 45కేజీలు, చార్మి 48కేజీలు, ఆర్చిత 52కేజీలు, సమృద్ధి 56 కేజీలు, రోషిణి 60కేజీల విభాగంలో పాల్గొంటారన్నారు. రాష్ట్రసాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు కోచ్ రమ్యను పాఠశాల సిఇఒకె. నిశాంత్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు.

విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

విత్తన దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎడిఎ, ఎఒ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని లైసెన్సు కలిగిన విత్తన దుకాణాలను సర్వేపల్లి ఎడిఎ టి శ్రీదేవి స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్వై కాంతమ్మ కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు . తనిఖీలో భాగంగా మన గ్రోమోర్ హేమ రైతు డిపో, శ్రీ చైతన్య రైతు డిపోలను తనిఖీ చేసి గోడౌన్‌లో స్టాక్ వివరాలు, రైతులకు ఇచ్చే బిల్ బుక్‌లను తనిఖీ చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు బిల్లు ఇవ్వాలని, దుకాణంలో విత్తనాల ధరలు రైతులకు తెలిసేలా ధరల పట్టిక బోర్డు దుకాణం బయట పెట్టాలని. బిల్ బుక్‌లు ఎప్పటికప్పుడు సక్రమంగా రాసి ఉంచుకోవాలని, ఈ పాస్ మిషన్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌చేసి నమోదు చేయాలని ఆదేశించారు అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నాయా, లేదా అని దుకాణ యజమానులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసుకుని, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

పాల సంఘం అధ్యక్షునికి అభినందన

కాశీని అభినందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గోవింద

ప్రజాశక్తి -అనకాపల్లి : పట్టణంలోని, రింగ్ రోడ్డు జనసేనకార్యాలయంలో బుధవారం తుమ్మపాల-1 పాల ఉత్పత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ (పాలసంఘం అధ్యక్షుడు)గా ఎన్నికైన తుమ్మపాల గ్రామ టిడిపి అధ్యక్షుడు చదరం కాశీవిశ్వేశ్వరరావును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని కాశీ విశ్వేశ్వరరావుకు అందజేశారు. పాల సంఘం అధ్యక్ష పదవిని టిడిపి గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు .పాడి రైతుల అభివృద్ధికి, పాల దిగుమతి పెంచడానికి కృషిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి బాబీ, ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు, పార్టీ నాయకులు రాపేటి రామ్‌కుమార్, ఆడారి గోవిందరావు, పీలా తాతనాయుడు, కొణతాల రమణబాబు, మత్తుర్తి మహేష్, సందిన సునీల్ కుమార్, కర్రి రమేష్ , పీలా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

యలమంచిలిని అభివృద్ధి చేయండి

ఎమ్మెల్యే విజయకుమార్‌ను అభ్యర్థిస్తున్న పౌరసేవాసంఘం

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి సర్వతో ముఖాభివృద్ధికి సహకరించాలని స్థానిక పౌరసేవాసంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే విజయకుమార్‌ను కలిసి అభ్యర్థించారు. పుల్లా రమణ మాస్టార్ ఆధ్వర్యంలో సభ్యులంతా ఎమ్మెల్యే విజయకుమార్‌ను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించి దోమల బెడద నుండి కాపాడాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో సమస్యలు పరిష్కరించాలని, రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మించినా దూరప్రాంతాలకు ప్రయాణించే బస్సులు పట్టణంలోకి రాకుండా జాతీయ రహదారి గుండా పోతున్నాయని, వాటిని యలమంచిలి బస్టాండ్‌కు రప్పించే ఏర్పాటు చేయాలని కోరారు. పౌరసేవాసంఘం అధ్యక్షులు పుల్లా వెంకట్రావు, యలమంచిలి అప్పారావు, టి.పాపారావు, జి.కాళిదాసు, లంక సత్యారావు, కె.సూరిబాబు పాల్గొన్నారు.

బంకించంద్ర చటర్జీకి ఘననివాళి

బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని సోమవారం గ్రామంలో జాతీయగీతం వందేమాతరం రచయిత బంకించంద్ర చటర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెర్రిపోతుల నూకనాయుడు, తిర్రి చిరంజీవి, నారిపల్లి ప్రసాద్, తెరపల్లి శ్రీను, కోన రాజు, బండారు రామారావు, మారిశెట్టి నాగరాజు, బుదిరెడ్డి వెంకట సత్యారావు, గుండు రమేష్, అగ్రహారపు సోమేష్, నిమ్మదాల మనోజ్, ముత్త నాగరత్నం, ద్వారపూడి అప్పలరాజు, గణేష్, రాజు తలుపులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కశింకోట : డయేరియా వంటి సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ శేషుబాబు అన్నారు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించకుండా చర్యలు చేపట్టాలన్నారు. డయేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో కసింకోట, తాళ్లపాలెం వైద్యాధికారులు ప్రశాంతి, రమేష్, ఇఒపిఆర్‌డి సోమరాజు, సిడిపిఒ ప్రభావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరు పావని, ఎంఇఒ సూర్యనారాయణమూర్తి కార్యదర్శులు ఎన్ రమేష్, సత్యారావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపిడిఒ బివిఎస్‌కెఎన్ పట్నాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆర్‌డబ్ల్యు.ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చెత్త నిల్వ లేకుండా చూడాలని, డెంగీ, మలేరియా వంటి జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇ శ్వేత, లంకవానిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శైలజా సురేష్ కుమార్, ఎంఇఒలు సత్యనారాయణ, డివిడి.ప్రసాద్ , అంగన్వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న నీలబాబు

ప్రజాశక్తి -అనకాపల్లి : జివిఎంసి విలీనగ్రామం కొండకొప్పాక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జివిఎంసి జోనల్ కమిషనర్ ఆయ్యప్పనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 84వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబు మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని, చిత్తుకాగితాలు, చెత్తాచెదారాన్ని ఎక్కడికక్కడే వేయకుండా డస్ట్‌బిన్‌లను వాడాలని సూచించారు. ఇంటివద్ద తల్లిదండ్రులకు పరిశుభ్రత, పచ్చదనం, స్వచ్ఛసర్వేక్షణ్‌పై తెలియజెప్పి, వారు సైతం పాటించేలా చూడాలని సూచించారు. పరిశుభ్రత, చదువులో పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, తద్వారా దోమలు, క్రిమి కీటకాలు వృద్ధి చెందవని, దీనివల్ల అనేక వ్యాధులు దరిచేరవన్నారు. శానిటరీ సూపర్‌వైజర్ ఆర్ రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ మాణిక్యాలరావు ఎం అప్పారావు, సిహెచ్ గణేష్, శానిటరీ సెక్రటరీలు డి.భాస్కరరావు, వి గీత, సన్యాసి, కె.రాజు మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం నాయకులు బోయిన మురళి వానపల్లి బాబురావు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్స్ పంపిణీ

కశింకోట మండలం అచ్చర్లలో కిట్లు అందజేస్తున్న నేతలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్లపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి లగిశెట్టి భవాని గణేష్, ఎంపిపి భర్త కలగా గున్నయ్య నాయుడు, డాక్టర్ గల్లా రాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఉల్లింగల రమేష్, జనసేన నాయకులు కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆచర్ల పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరవాడ: మండలంలోని తానాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలను, స్టూడెంట్ కిట్స్‌ను గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ, వైస్ సర్పంచ్ వర్రి మంగలక్ష్మి వసంత రావు, వార్డుసభ్యుడు అప్పారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఉండాలన్నారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న బుక్స్, మధ్యాహ్నం భోజనం, ఇతర సౌకర్యాలను కల్పిస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. స్కూల్ హెచ్‌ఎం ఎన్‌కె శ్రీదేవి పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని కొక్కిరాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్టూడెంట్ కిట్స్‌ను పంపిణీ చేశామని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గొర్లె నానాజీ తెలిపారు. ముఖ్య అతిధిగా కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులంతా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపాజీరావు, విద్యాకమిటీ ఛైర్మన్ రమణ, వైస్ ఛైర్‌పర్సన్ ధన ఉపాధ్యాయులు సుజాత, అనూష, అమ్మాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వర్షంతో ఉపశమనం

మునగపాకలో రోడ్లపై భారీగా నిలిచిన వర్షపునీరు

ప్రజాశక్తి -మునగపాక: మండలంలో బుధవారం ఉదయం నుండి ఉక్కపోతతో విలవిల్లాడిన జనాలకు సాయంత్రం కుండపోత వర్షం కురియడంతో సేద దీరారు. ఉదయంనుంచి ఎండదెబ్బకు. ఇళ్ల నుండి బయటకు రాలేని వారంతా సాయంత్రం కుండపోతతో వర్షం కురిసి, వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్న రైతులకు ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షానికి గ్రామంలోని ఎంపిపి స్కూల్, మెయిన్ రోడ్‌లోని ఎస్‌బిఐ బ్యాంకు పరిసరాలలో భారీగా నీరు చేరి చెరువులను తలపించింది. స్కూల్లో విడిచి పెట్టే సమయం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

కశింకోట : మండలంలో బుధవారం ఆకాశం మేఘావృతమై, మబ్బులతో చిరుజల్లులు కురవడంతో వాతావరణం చల్లబడింది.వాతావరణం చల్లగా ఉండడంతో ఉపశమనం పొందారు. ప్రస్తుత వాతావరణం ఖరీఫ్ దుక్కులకు ఉపయోగంగా ఉంటుందని రైతులు అంటున్నారు. అలాగే గంటెలు, ఇతర అపరాల విత్తనాలు చల్లేందుకు అనువుగా ఉంటుందని తెలిపారు వరి విత్తనాలు వేసేందుకు నారుమళ్ల తయారీకి, లాభిస్తుందని పలువురు రైతులు అంటున్నారు.

బిచ్చగాళ్లకు బట్టల పంపిణీ

బిచ్చగాళ్లకు బట్టలు, సామగ్రి అందిస్తున్న సురేంద్ర

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పట్టణం, గ్రామీణంలో ఎటువంటి ఆధారం లేని, అనాధలను, బిచ్చ కారులను, కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ గోల్డ్ వాసు ఆర్థిక సహాయంతో బట్టలు సామాగ్రి అందిస్తున్నారు. ఎక్కడెక్కడో ఉన్నవారిని ఆదరించి, వాళ్లను అన్ని విధాలుగా శుభ్రపరచి, వృద్ధాశ్రంలో చేర్పిస్తున్నారు. వారికి కావలసిన సామాగ్రి, బట్టలను బుధవారం సంఘ సేవకులు గోల్డ్ వాసు, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర అందించారు. శారదనగర్ శాంతి పార్కులో ఉంటున్న యాచకులకు బట్టలు అందజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న గోల్డ్ వాసు అండ్ టీంను సురేంద్ర, స్థానికులు అభినందించారు.

యువత డ్రగ్స్ జోలికి పోవద్దు

ప్రజాశక్తి- అనకాపల్లి : యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా అప్రమత్తంగా ఉండాలని ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ రమేష్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వివి విజయలక్ష్మి అన్నారు. పదవ అదనపు జిల్లా జడ్జి ఎన్ శ్రీవిద్య ఆదేశాల మేరకు బుధవారం గవరపాలెం జివిఎంసి బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని, మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చూడాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రమేష్

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

అనకాపల్లిలో ర్యాలీ చేపడుతున్న కలెక్టర్, ఎస్పి

యువత, పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన దేశ భవిష్యత్తు ఎంతో ఆరోగ్యకరమైనదిగా రూపొందించవచ్చని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అనకాపల్లి, విశాఖ జిల్లాలో ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు.

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

అనకాపల్లి:యువత, పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన దేశ భవిష్యత్తు ఎంతో ఆరోగ్యకరమైనదిగా రూపొందించవచ్చని జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం అనకాపల్లి రింగు రోడ్డు నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన ర్యాలీన ఎస్‌పి కెవి.మురళీకృష్ణతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టరు ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కాలేజిలు పాఠశాలల్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీలు, అవగాహన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి కె. విజయభాస్కర్, డిఎఫ్‌ఒ జి.లక్ష్మణ్, ఆర్‌డిఒ. వి.రమామణి పాల్గొన్నారు.

కె.కోటపాడు :స్థానిక అయ్యన్న విద్యాసంస్థలలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విస్,స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎస్‌ఐ డి.లక్ష్మీనారాయణ, అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాసిం మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు,ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్విస్ మేనేజర్ ఎస్.వెంకటేష్, సూపరింటెండెంట్ ఎంఎన్‌వి. సన్యాసిరావు, ఎన్‌ఎస్‌ఎస్. పిఒలు గాడి అప్పారావు, సీముసిరి రమణ పాల్గొన్నారు

మునగపాక: మెయిన్ రోడ్‌లోని నేషనల్ కాలేజీలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఎస్‌ఐ పి ప్రసాదరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎఎస్‌ఐ దొర పాల్గొన్నారు.

సబ్బవరం.: ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. పరవాడ డిఎస్‌పి సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పోలీసులు వందరోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక సిఐ పిన్నింటి వెంకటరమణ, ఎస్‌ఐ ధనుంజయ్, సెబ్, మహిళా పోలీసులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని టౌన్ సీఐ కాంతికుమార్ అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో సుమారు 300 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు సుధాకర్, ఉమామహేశ్వరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొలుగొండ:మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గొలుగొండ ఎస్‌ఈబి ఎస్సై రహీం, కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర తెలిపారు. గురువారం కృష్ణదేవిపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ, కృష్ణదేవిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట:డ్రగ్స్ డే సంద్భంగా ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్సకు దూరంగా ఉండాలన్నారు.

నక్కపల్లి:మాదకద్రవ్యాల నివారణకు అందరూ సహకరించాలని సిఐ విజయ్ కుమార్ సూచించారు. మండలంలోని చినదొడ్డిగల్లులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ చేపట్టారు. రామాలయం సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు.

మాదక ద్రవ్యాల వార్తలు

భీమునిపట్నం : ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం 'మత్తు వద్దు, చదువే ముద్దు', 'మత్తు వదలరా, జీవితమే ముద్దు రా' అన్న నినాదాలతో కూడిన ప్ల కార్డులను ప్రదర్శిస్తూ డైట్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి, గంట స్తంభం మీదుగా పాత బస్టాండ్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.జ్యోతికుమారి, వైస్ ప్రిన్సిపల్ యు.మాణిక్యంనాయుడు పాల్గొన్నారు.

భీమిలిలో మానవహారం

మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో భీమిలిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి పార్వతీశం, కార్యదర్శి కెఎస్‌ఎం సుధాకర్, న్యాయవాదులు పి.వెంకటేశ్వరరావు, భరద్వాజ్, పి.మంజుల పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాత బస్టాండ్ వద్ద మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూర్యప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ వేణుగోపాల్, ఎస్‌ఇబి ఎస్‌ఐ పి.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

మధురవాడ : రుషికొండలోని గాయత్రి ఇంజినీరింగ్, పీజీ కళాశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి పెందుర్తి సిఐ ఎం.సరోజినీదేవి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ బోస్, కెప్టెన్ ఆర్‌బె.అనంతరావు, జి.లక్ష్మీనారాయణ, ఉదయ పూర్ణిమ, విజయ జ్యోతి, కె.గౌరీశంకర్ పాల్గొన్నారు.

గొలుగొండలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన మత్తు పదార్థాలు, వాటి అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారులు వై.అనసూయదేవి, అంజలీదేవి, నదియా, సంధ్యారాణి, ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ కుమారి, సిస్టర్ కేస్లీన్ పాల్గొన్నారు.

గోపాలపట్నం : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా దినం సందర్భంగా సీడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన గోపాలపట్నం ఆల్వార్ దాస్ కాలేజీ ఆవరణలో అవగాహనసదస్సు నిర్వహించారు. సదస్సులో ఆ సంస్థ కార్యదర్శి వి.సన్యాసిరాజు, కౌన్సెలర్ జి.శ్రీకాళి పాల్గొని డ్రగ్స్ వినియోగం వల్ల కలుగు నష్టాలను వివరించారు.

జివిఎంసి 90వ వార్డు పరిధి ఎన్‌ఎడి కొత్తరోడ్డు వద్ద పోలీసులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిపి మోక సత్తిబాబు, వెస్ట్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి, టిడిపి నాయకులు బొమ్మిడి రమణ, గల్లా చిన్న, పెందుర్తి, గోపాలపట్నం, ఎయిర్‌పోర్టు జోన్ పోలీసులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'మత్తు వద్దు - బంగారు భవిష్యత్తు ముద్దు' అంటూ రూపొందించిన పోస్టర్‌ను ఎంవిపి.కాలనీలోని ఎస్‌వివిపి, విఎంసి డిగ్రీ కాలేజ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీశ్వరరావు, ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, డాక్టర్ బాబ్జీ, డాక్టర్ అప్పారావు, ప్రియాంక, రమ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ప్రపంచ మాదక ద్రవ్యాల విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మీడియాతో మాట్లాడారు. బాల్యంలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం ఛిద్రంగా మారుతుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

అధికారుల ప్రతిజ్ఞ

విశాఖ కలెక్టరేట్ : కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందితో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి బిఎస్.దేవ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నాణ్యమైన భోజనం అందించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని జానకయ్య పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి వై.సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టలేదని తమ దృష్టికి తీసుకు రావడంతో మంగళవారం స్కూల్ కి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు.పాఠశాలలో 700 మంది విద్యార్థులు చదువుతున్నారని, భోజనం సక్రమంగా లేక పోవడంతో స్కూల్లో భోజనం చేయలేదన్నారు. తాగునీటి సదుపాయం కూడా సరిగ్గా లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారం రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హెచ్‌ఎం హామీ ఇవ్వడం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బి.శివ, జి.అప్పలరాజు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్యదర్శులు, వైద్య సిబ్బంది

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి-కొత్తకోట:గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ బానోజీరావు, రావికమతం పిహెచ్సి వైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు.. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్ డబ్ల్యూయస్, వైద్య ఆరోగ్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వర్షాలు పడుతున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యం మెరుగు పర్చాలన్నారు. తాగునీటి బావులు, బోర్లు, కొళాయిలు వద్ద నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో వారానికి ఒక రోజు మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, 10 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని సూచించారు. జులై 1నుంచి ఆగష్టు 30 వరకు డయేరియా కేసులు నమోదు కాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనిలో భాగంగా ప్రతి సచివాలయంలో జింక్, ఓఆర్‌యస్ ద్రావణం పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆశా, వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పిహెచ్సి ఎంపిహెచ్ఈఓ పాతాళ రామారావు, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉపాధి హామీ పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు సూచించారు. బుధవారం ఉపాధి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా హౌసింగ్ నిర్మాణం చేపడుతున్న వారికి బేస్మెంట్, ఉపాధి కూలి పేమెంట్లు జమ చేయాలన్నారు. ఉద్యాన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించడంతో పాటు ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించి ఉపాధి పనుల వివరాలు తెలియజేసి లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగు నాయుడు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

గ్రామాల్లో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని బుడ్డడపాడు, పాతమల్లంపేట, కంఠవరం గ్రామాల్లో బుధవారం గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్యామ్ కుమార్, ప్రశాంతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుంచి విశేష స్పందన వచ్చింది. పలు గ్రామాల నుంచి రోగులు అధిక సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్యుల ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. కాచి చల్లార్చిన నీటిని వాడాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏరియా ఆసుపత్రి ఫీడర్ పరిధిలో ఈ నెల 27న గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం డివిజనల్ ఇంజనీర్ విడివి. రామకృష్ణారావు బుధవారం తెలిపారు. లైన్, సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఏరియా ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, బొంతు వీధి, కొత్తవీధి, తురకబడి, వెలమవీధి, గచ్చపువీధి, అబీద్ సెంటర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గొలుగొండ:11 కేవీ చీడిగుమ్మల ఫీడర్ పరిధి పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విడివి.రామకృష్ణారావు బుధవారం తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో నేపథ్యంలో విద్యుత్తు లైన్ లో అంతరాయం నిమిత్తం విద్యుత్ లైనుకు తగిలే చెట్టు కొమ్మలను తొలగించే నిమిత్తం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జోగుంపేట, సాలికమల్లవరం, పాత మల్లంపేట, జానకిరాంపురం, పప్పుశెట్టి పాలెం, ఎర్రవరం, శ్రీరాంపురం, నర్సింగబిల్లి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: ఉపాధి కూలీల బకాయి వెంటనే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని వేంపాడు, న్యాయంపూడి,వెదుళ్లపాలెం గ్రామాల్లో ఉపాధి కూలీల పని ప్రదేశాలకు వెళ్లి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 7 వారాల నుంచి పేమెంట్లు చెల్లించలేదని, దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నామని కూలీలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామాల్లో పని చేస్తున్న కూలీలకు 7 వారాలుగా బిల్లులు చెల్లించక పోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు సకాలంలో పేమెంట్లు చెల్లించకపోతే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇకనుంచైనా కూలీలకు సకాలంలో పేమెంట్లు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి కూలికి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ,జాబ్ కార్డుకు 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ప్లే సిప్, సమ్మర్ అలవెన్స్, తట్టలకు, పారలకు, గుణపాంకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. వారంలో బకాయి పేమెంట్లు చెల్లించకపోతే గ్రామ సచివాలయాల వద్ద కూలీలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్,నాయకులు నవీన్, లోకేష్ ,ఉపాధి కూలీలు దుర్గ, కాసులమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, కూలీలు

ఎఇకి ఫిర్యాదు చేస్తున్న రైతులు

ఆక్రమణలు తొలగించాలి

- ఆయుకట్టు రైతుల డిమాండ్

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం మండలం కొత్తకోట, కన్నంపేట గ్రామాల రైతులకు సాగు నీరు అందించే ముంతమామిడి కట్టు కాలువను ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇరు గ్రామాల రైతులు నిరసన చేపట్టడంతో పాటు కల్యాణపులోవ జలాశయం కొత్త కోట సెక్షన్ ఏఈ సత్యనారాయణదొరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయుకట్టు రైతులు కలం నర్సింగరావు, కోట అప్పారావు, బంటు శ్రీను తదితరులు మాట్లాడుతూ, ముంతమామిడి కట్టు ద్వారా నీరు అందించేందుకు చిన్నకట్టు నుంచి కంఠం నాని ఇంటి వరకు కొత్తకోట గ్రామం మధ్యలో నుంచి రెండు కిలో మీటర్లు మేర మెయిన్ కాలువ వుందన్నారు.. గతంలో నీరు సరిగ్గా పారక పోవడంతో రైతులు అప్పటి ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి కొంత మేర నిధులు మంజూరు చేసారని పేర్కొన్నారు. వాటితో పూడిక తీయడంతో పాటు, కాలువ పనులు చేయించామని, కాలువ సమీపం మెయిన్ రోడ్డులో ఉన్న ద్వారపురెడ్డి సత్తిబాబు తన స్థలాన్ని వెడల్పు చేసేందుకు కాలువను కూడా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నాడని తెలిపారు. ఈ విషయం తెలుసుకొని ఇరు గ్రామాల రైతులు పనులను అడ్డుకొని ఏఈ సత్య నారాయణదొరకు పిర్యాదు చేసారు. ఆయన పరిశీలించి సర్వే చేసే వరకు ఎటువంటి నిర్మాణం చేపట్ట వద్దని సత్తిబాబును హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఈఓ నరేష్ ఆధ్వర్యంలో ఆర్‌జెడి సూచనల మేరకు ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రస్తుతం డయేరియా నివారణ పట్ల గ్రామాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నూతన విద్యాసంవత్సరంలో అమలు చేయవలసిన వివిధ కార్యక్రమాలపై చర్చించారు. నేను బడికిపోతా, విద్యా ప్రకాష్, విద్యాప్రవేశ్ తదితర కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.నూకరాజు, నారాయణరావు, సుందరరావు పాల్గొన్నారు.

ఎయు విసి తక్షణమే రాజీనామా చేయాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎయు విసి, రిజిస్ట్రార్‌లు తక్షణమే రాజీనామా చేయాలని ప్రొఫెసర్ సూరప్పడు డిమాండ్ చేశారు. ఎయు విసి చర్యలను నిరసిస్తూ ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద జరుగుతున్న నిరసన దీక్ష బుధవారానికి 12వ రోజుకు చేరుకుంది. వాటికి సూరప్పడు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సురేష్ మీనన్, డాక్టర్ అర్జున్, డాక్టర్ శ్రీను, డాక్టర్ భాను, డాక్టర్ కల్యాణి, డాక్టర్ దాస్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనితకు యుటిఎఫ్ నేతల వినతి

వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-నక్కపల్లి: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హోం మంత్రి అనితకు యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. నక్కపల్లిలో మంత్రి అనితను ఉపాధ్యాయ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అనితకు అందజేశారు.పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, కార్యాలయాల్లోనూ మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని, ప్రతీ జిల్లా స్థాయి హెచ్‌ఓడి కార్యాలయాల్లో మహిళా ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులు, మహిళల పిర్యాదుల పరిష్కారం కోసం, ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక మహిళా ఎస్ఐను నియమించాలని, జీవో 117 రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ అయిన మైదాన ప్రాంత ఉపాధ్యాయులను తిరిగి మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కట్ట శ్రీను, సీనియర్ నాయకులు కష్ణంరాజు, వెంకట్రావు, శేషుకుమార్, కట్టా శ్రీరామచంద్రమూర్తి, శ్రీను, రాజునాయుడు, సతీష్, కొండయ్య, వరప్రసాద్, బాబూరావు పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల పంపిణీ

ప్రజాశక్తి- చీడికాడ: ఖరీఫ్ సీజన్ వరి పంటకు, చెరుకు తోటకు అవసరమగు ఎరువులు రైతులకు సబ్సిడీపై పంపిణీ చేశామని సర్పంచ్ సూరి నాయుడు తెలిపారు మండల కేంద్రంతో పాటు జి కొత్తపల్లి గ్రామ సచివాలయాలలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై యూరియా, ఎరువులను బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూరి నాయుడు మాట్లాడుతూ, వ్యవసాయ అధికారుల సలహాలను పాటిస్తూ పంటల అధిక దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

విభిన్న ప్రతిభావంత విద్యార్థులు, తల్లిదండ్రులకు

డిజిటల్ విద్యపై అవగాహన

ప్రజాశక్తి- కొత్తకోట: రావికమతం భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు, తల్లిదండ్రులకు మేడివాడ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్, ప్రత్యేక ఉపాధ్యాయులు బి.మహాలక్ష్మినాయుడు, ప్రత్యేక ఉపాధ్యాయులు జి.జగన్నాథ నాయుడుల ఆధ్వర్యాన విజన్ 2025 ఇన్ క్లుజివ్ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా డిజిటల్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 'విజన్ 2025 ఇన్ క్లుజివ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలో ఏడుగురు విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు ఉచితంగా గతంలో ట్యాబులను (సుమారు ఒక్కొక్కటి 30 వేల రూపాయలు విలువచేసే టాబ్) అందించడం జరిగిందన్నారు. ఈ డిజిటల్ టాబ్ లపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డిజిటల్ విద్యను అభ్యసించేందుకు, వారి దైనందిన జీవితంలో ఎవరి సహాయం లేకుండా తమ పనులు తాము స్వతంత్రంగా చేసుకునేందుకు వీలుగా ఈ ట్యాబుల్లో 33 రకాల యాప్స్‌ను ఇన్స్టాల్ చేశామన్నారు. ఈ ట్యాబ్‌లలో ఏ రకాల యాప్స్ ఎంత సమయం ఉపయోగిస్తున్నాడు? ఏ లొకేషన్ లో ఉన్నాడు ? వంటి విషయాలపై ప్రత్యేక ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయడానికి ఫ్యామిలీ లింక్ యాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫ్యామిలీ లింక్ యాప్‌తో ఆన్లైన్లో అధికారులు సులభంగా మానిటరింగ్ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మహాలక్ష్మినాయుడు

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే రాజుకు సత్కారం

ప్రజాశక్తి-రోలుగుంట: గత రెండు ఎన్నికల్లో కంటే ఈ ఎన్నికల్లో రోలుగుంట మండలం నుంచి మంచి మెజార్టీతో తనను గెలిపించారని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు కొనియాడారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం బుధవారం మండలంకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో భయాందోళనతో జీవనం సాగించేవారన్నారు. ప్రస్తుతం నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుములూరు చంద్రమౌళి, పంచాడ చంద్ర, సుర్ల రామకృష్ణ, బంటు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వాహనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పోర్టు ఫైర్ సర్వీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం రెండు అగ్నిమాపక వాహనాలను విశాఖపట్నం పోర్టు అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, పలువురు పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

సరుకులు సరఫరా చేయాలి

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు రేషన్ షాపుల్లో అన్ని రకాల నిత్యావసర సరుకులను సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ గిరిజన మహిళా సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్.హైమావతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత ఐదేళ్లలో సామాన్య ప్రజలకు ధరల భారం అధికమైందన్నారు. కుటుంబాలకు పూట గడవడం కష్టంగా మారిందన్నారు. బియ్యం, గోధుమపిండి, పప్పు దినుసులు, కారం, ఉప్పు తదితర సరుకులన్నీ అందించాలని కోరారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు
షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాదవధార	: 9490099675
పాడేరు	: 9490099142		